ఎయిర్ పోర్టులో అడుగుపెట్టిన అతిథులు వారికోసం సిద్దంగా వున్న వింటేజ్ కార్లలో ఎక్కి మార్బెల్లా టౌన్‌లో వారికోసం కేటాయించిన విలాసవంతమైన హోటల్స్‌కు వెళుతున్నారు.

మార్బెల్లా టౌన్ చుట్టూ అందమైన తోటల మధ్య వుంది.

లేత బూడిదరంగు భవనాలు, విశాలమైన పొడవాటి రోడ్లు, ఆ రోడ్లకు ఇరువేపులా గెస్టులకు సెల్యూట్ చేస్తున్న ఆలివ్ గ్రీన్ కలర్ యూనిఫార్మ్‌తో స్పెషల్ గార్డ్స్.........

మామూలు మనిషి ఊహించడానికి అసాధ్య మైన, అతి ఖరీదైన, అతి అధ్భుతమైన సిటీలో జరిగే-

వెరీ వెరీ ఇంపార్టెంట్ ఫంక్షన్‌కి వస్తున్న ఆ గెస్టులు, అర్డినరీ వ్యక్తులు కారు

ప్రపంచ రాజకీయ వ్యాపారకళా, సాంస్కృతిక రంగాలలో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు

బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్, అమెరికా ప్రెసిడెంట్ బిల్‌క్లింటన్, బిల్‌క్లింటన్‌తో ఎన్నికల్లో సవాల్ చేసిన అమెరికన్ నెంబర్‌వన్ ఇండస్ట్రియలిస్ట్ రాస్‌పెరో, వరల్డ్ ఫేమస్ యాక్టర్ సీన్ కానరీ, బ్లూలాగూన్ నటి బ్రూక్ షీల్డ్స్, వరల్డ్ క్రేజీ సింగర్ మైకేల్ జాక్సన్, ది సెక్స్ సెన్సేషన్ క్రియేటర్ మడోనా, పాలస్తీనా ప్రెసిడెంట్ యాసర్ అరాఫత్, విజయ అమృతరాజ్ బ్రదర్స్......వరల్డ్ ఫేమస్ నవలా రచయిత జెఫ్రీ అర్చర్, పాకిస్తాన్ ఎక్స్ ప్రైమినిష్టర్ బెనజీర్‌బుట్టో......ఇంటియన్ ఫేమస్ పొలిటికల్ లీడర్ చంద్రశేఖర్, ఇండియన్ హిందీ సూపర్ హీరోయిన్ డింపుల్ కపాడియా........దాదాపు అయిదు వందల మంది ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు వస్తున్నారక్కడకు.

మార్బెల్లా ఫోర్ట్ సిటీ అంతా కోలాహాలంగా వుంది.

ఆ సిటీలో జరిగే-

అరుదైన ఫంక్షన్ గురించి రెండు నెలల క్రితమే వివిధ దేశాల్లోని రెండువేల డైలీ పేపర్లు ఎక్స్‌క్లూజిన్ న్యూస్ ఐటమ్స్ ప్రచురించాయి.

ముఖ్యంగా ఇండియాలోని అన్ని మేజర్ న్యూస్ పేపర్లూ సంప్లిమెంట్స్ ప్రచురించాయి

ప్రత్యేకంగా అంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక లీడింగ్ డైలీ మనభూమి అరవై పేజీల బుక్‌లెట్‌ను

ప్రచురించి, తన గౌరవ కృతజ్ఞతల్ని వ్య క్తం చేసింది.

మార్బెల్లా సిటీలో జరిగే ఆ రేర్ ఫంక్షన్ ఒక బర్త్‌డే ఫంక్షన్!

పదేళ్ళ కాలంలో ప్రపంచాన్ని శాసించగలిగే ఎత్తుకు ఎదిగిన గ్రేట్ బిజినెస్ టైకూన్ బర్త్‌డే ఫంక్షన్!

ఆ బినినెస్ టైకూన్ పేరు:

యాభై అయిదేళ్ళ శుక్రవర్ణ మహంత ఇండియన్. అందులోనూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్య క్తి ప్రపంచం ఆశ్చర్యంగా చెప్పుకుంటుంది. శుక్రవర్ణ మహంత గత పదేళ్ళ కాలంలో ఇండియా రాలేదు.

శుక్రవర్ణ మహంత బిజినెస్ కేపిటల్ న్యూయార్క్ . కానీ ప్రపంచంలోని ప్రతి కేపిటల్ సిటీలో మహంతకు బజినెస్ రెసిడెన్స్ లున్నాయి. ప్యారిస్, కేన్స్, కేనరీ వేలెండ్స్, మాడ్రిడ్, రోమ, జెడ్డా, రియాచ్, బీరుట్, మంటె కార్లో, న్యూఢిల్లీ, హైద్రాబాద్ ప్రతి బిజినెస్ సెంటర్‌లోనూ ఎస్ ఎమ్ (శుక్రవర్ణ మహంత) బిజినెస్ వరల్డ్‌కు చెందిన స్టాఫ్ వుంటారు.

ఎస్. ఎమ్ బిజినెస్ వరల్డ్ అర్డినరీ సంస్థకాదు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సంస్థలో ముప్ఫై లక్షలమంది ఉద్యోగులు పని చేస్తుంటారు. అంటే మన రాష్ట్ర రాజధాని హైద్రాబాద్, సికింద్రాబాద్ జనాభాతో సరి సమానమన్నమాట.

(ఇలాంటి, ఇంతటి స్థాయి వ్య క్తి నిజంగానే వున్నారు. అతని పేరు అద్నాక్ ఖషోగ్గి- వరల్డ్ లగ్గెస్ట్ వెపన్ డీలర్, సౌదీ అరేబియా జాతీయుడు. అత్యద్భుతమయమైన ఖషోగ్గి జీవన విధానం బాంబే శుక్రవర్ణ మహంత పాత్ర సృష్టించటం జరిగింది. అతటి స్థాయి సంపన్నులలో మన ఇండియన్స్ అకూడా వున్నారు. స్వరాజ్‌పాల్, హిందూజా సోదరులు ఆ కోవకి చెందినవారే ఈ నవలలో పాత్రలు నిజ జీవితంలో వున్నవే ఇంత ప్రత్యేకంగా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ఇంతటి స్థాయి సంపన్నులు ప్రపంచంలో వుంటారా అనే సందేహం కలుగుతుందని, ఒక రోజు మనీ క్రింద యాభై లక్షలు, కోటి రూపాయలు ఖర్చుపెట్టే వ్యక్తులు నిజజీవితంలో లక్ష ల్లో కాకపోయిన వేలల్లో వున్నారు. అలాంటి రిచ్ ఆండ్ ఫేమస్ వ్యక్తుల జీవితాలే ఈ నవలకు వుత్తేజమ- రచయిత)

అయిదువేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మార్భాల్లా సిటీ మధ్యలో నున్న ఎస్ ఎమ్ లీజర్ అవర్ రిసార్ట్ మణిదీపంలా వెలితిపోతోంది.

విశాలమైన గార్డెన్..........

ఆ పక్కన గార్డెన్లోని వింతల్ని తనలో ప్రతిఫలింపచేస్తున్న స్విమ్మింగ్ ఫూల్.

స్పెషల్ సెక్యూరిటీ స్టాఫ్ గన్ పాయింట్ నిఘా మధ్య పర్సనల్ సెక్యూరిటీ స్టాఫ్ మఫ్టీ డ్రస్సుల్లోని అప్రమత్తత డేగకళ్ళ మధ్య-

ఉత్సాహంగా సంచరిస్తున్న వివి ఐ పీ......గెస్టులు.

ఆ గెస్టులకు ఏ మాత్రం అలసట కలగకుండా మంద్ర సంగీతంతో సమ్మోహన పరుస్తున్న వాద్య బృందాలు

వెండి కుర్చీల్లో విలాసంగా కూర్చున్న అతిథులకు ప్రపంచంలోని అతి ఖరీదయిన డ్రింకుల్ని గోల్డెన్ గ్లాసులతో అందిస్తున్న టాప్‌టెన్ యువతులు.

ఈ ఫంక్షన్ కోసం రాయల్ ఫంక్షన్స్ నిర్వహణలో స్పెషల్‌గా శిక్షణ పొందిన ఆ యువతుల్ని స్వీడన్, ఫ్రాన్సుల నుంచి ప్రత్యేకంగా తెప్పించారు.

పారిస్ నుంచి స్పెషల్ ఫ్లైట్లో తెప్పించిన డామ్ పెరినాన్ షాంపైన్ వాసన ఆ విశాలమైన రిసార్ట్‌లోని అతిథుల ఆలోచనల్ని, మాటల్ని శుక్రవర్ణ మహంత వైపు మళ్ళిస్తున్నాయి

భారత కాలమానం ప్రకారం-

సాయంత్రం 7.45 నిమిషాలైంది.

శుక్రవర్ణ మహంత బర్త్‌డే ఫంక్షన్‌ని కవర్ చేయడానికి దేశ విదేశాలనుంచి వచ్చిన స్పెషల్ న్యూస్ రిపోర్టర్లు,ఫోటోగ్రాఫర్లు, టెలివిజన్ బృందాలు ఆత్రంగా ప్రధానమైన బిల్డింగ్ లిబర్టీ హాల్ వైపు చూస్తున్నారు.

నిమిషాలు గడుస్తున్నాయి.

అదే సమయంలో........

శుక్రవర్ణ మహంత తన ప్రైవేట్ రూమ్‌లోంచి బయటికొచ్చాడు  వైఫ్ ఇటాలియన్ బ్యూటీ కుందనిక ప్రేమగా మహంతను కౌగలించుకుని, అరచేతుల్ని ముద్దుపెట్టుకుంది.

అదే సమయంలో వందల కెమెరాలు క్లిక్ మన్నాయి.

సముద్రపు నురుగు రంగు  ఫ్యాంటు, టక్ చేసిన షర్టు, పైన గోల్డెన్ లైనింగ్ బ్లూ కలర్ జాకెట్........క్రీమ్ కలర్ టై.

విశాలమైన కళ్ళు, సన్నపాటి మీసం, తీర్చిదిద్దిన పెదాలు,బంగారు రంగు వంటి ఛాయ.

దట్టమైన కనుబొమలు, దృఢమైన దేహం, అయిదడుగుల అయిదు అంగుళాల పొడవు.

హాల్లో కూర్చున్న రాయల్ గెస్టుల అభినందల్ని అందుకుంటూ కుందనికతోపాటు పర్సనల్ స్టాఫ్ వెంటరాగా..........

ఒక్కొక్కరితో ఒక్కో రాయల్ గెస్టుకి మహంత షేక్‌హాండ్ ఇచ్చినప్పుడల్లా ఆ దేశపు థీమ్ సాంగ్‌తో అభినందనల గీతాన్ని గానం చేస్తున్నారు అందుకు సిద్ధంగా వున్న మ్యాజీషయన్స్

అదే సమయంలో బయట గార్డెన్లో అయిదువేల బెలూన్లు గాలిలోకి ఎగిరాయి. ప్రత్యేకమైన సుగంధ ద్రవ్యాలతో నింపిన ఆ బెలూన్ల గాలిలోకి ఎగిరి ఒక్కసారిగా పగిలిపోయాయి.

ఆ పగిలిన శబ్దం పియానో మోతలా వుంది.

ఒక్కసారిగా గాల్లో ఎగిరిన సుగంధ ద్రవ్యాల సువాసనలతోఆ ప్రాంత్రం మరింత ఆహ్లాదమయమైపోయింది.

(18)

చీకటి మచ్చుకైనా కానరాని వెల్తురు ప్రపంచం.

క్వీన్ ఎలిజబెత్ దగ్గర్నించి బ్రూక్ షీల్డ్స్ వరకూ చిరునవ్వుల అభినందల్ని, విలువైన కానుకల్ని అందుకుంటున్న.........

శుక్రవర్ణ  మహంత తన వైపు రాగానే-

మరో క్షణంలో తన చేతిని వెనక్కి తీసుకుని ఆ చేతిని గాలిలో చాపాడు పి.సి సర్కార్. లిప్త కాలంలో సర్కార్ చేతిలో పొగడపూల దండ.

ఆహుతుల చప్పట్లతో హాలు మార్మోగిపోతున్న సమయంలో ఆ దండను మహంత మెడలో వేశాడు పి.సి. సర్కార్ జూనియర్.

శుక్రవర్ణ మహంత హాల్లోంచి బయటికొస్తున్నాడు...........

అదే సమయంలో........

రేర్ బర్త్‌డే గిఫ్ట్‌తో మహంత వైపు నడిచాడు. ప్రమోద్ పుష్కర్ణ ఆ బర్త్‌డే గిఫ్ట్ సింహపు పిల్ల.

నవ్వుతూ సింహపు పిల్లను అందుకుని ఆ సింహపు పిల్లను ముద్దాడుతూ దాని కళ్ళ వైపు చూశాడు. మహంత.

"బ్యూటిఫుల్ లయన్ కబ్........." పక్కనున్న కుందనిక మహంత వైపు చూస్తూ అంది.

"గోళ్ళు పెరగని ప్రతి క్రూర జంతువూ అందంగానే కన్పిస్తుంది"

తనదైన స్టయిల్లో అనేసి ప్రమోద్ పుష్కర్ణ భుజమ్మీద చరిచి ముందుకు అడుగు వేశాడు.

మహంత నవ్వుతూనే మామూలుగానే ఆ కామెంట్ చేశాడు. ఆ కామెంట్‌లోని గూఢార్థాన్ని వెతుక్కుంటున్నాడు ప్రమోద్ పుష్కర్ణ.

ప్రమోద్ పుష్కర్ణ ఎస్.ఎమ్. బిజినెస్ వరల్డ్, ఇండియాలోని ఆఫీస్‌కి చీఫ్ ఎగ్జిక్యూటివ్!

గార్డెన్‌లోకి అడుగు పెట్టిన శుక్రవర్ణ మహంత, అతిథుల అభినందల్ని అందుకోవ్డానికి రెండు గంటలు పట్టింది.

(19)

శుక్రవర్ణ మహంత ఎంపైర్‌లో అతి కీలకమైన పవర్‌ఫుల్ పర్సనల్ ఎగ్జిక్యూటివ్. అసిస్టెంట్ రాబర్ట్ మర్చంట్ వెంటరాగా గార్డెన్ అంతా కలయ తిరుగుతున్నాడు మహంత.

బిల్‌క్లింటన్, యూసర్ అరాఫత్‌ల అభినందనల్ని అందుకొని, ముచ్చట్లాడి, మైకేల్ జాక్సన్‌ని ప్రేమగా కౌగలించుకొని, ముందుకెళ్తున్న శుక్రవర్ణ మహంత-

దూరంగా-

స్విమ్మింగ్ ఫూల్ దగ్గర ఒంటరిగా టేబుల్ ముందు కూర్చుని, నీళ్ళలోని వెలుగు కదలికల్ని చూస్తున్న ఆ వ్య క్తి వైపు చూసి ఆశ్చర్యంగా ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ రాబర్టు మర్చంట్ వైపు చూశాడు.

"ఎవరా వ్య క్తి? అక్కడ వంటరిగా కూర్చున్నాడేం........." సంశయంగా అడిగాడు మహంత.

"హీ లైక్ లోన్లీ నెస్! మీకా విషయం తెలుసు. ఎవరో కూడా మీకు తెలుసు"ఇంగ్లీషులో చెప్పి మెల్లగా నవ్వాడు రాబర్ట్ మర్చంట్.

ముఖం స్పష్టంగా కనిపించకపోయినా, ఆ వ్యక్తిని పోల్చుకున్నాడు శుక్రవర్ణ మహంత.

ఆ వ్యక్తిని చూసి పదేళ్ళయింది. బర్త్‌డే ఫంక్షన్‌కి రమ్మని అందరితో పాటు ఆ వ్యక్తికి కూడా ఓ ఇన్విటేషన్ కార్డు పంపాడు.

హాట్‌లైన్‌లో సవ్యంగా మాట్లాడి, ఇన్‌వైట్ చేద్దామనుకున్నాడు. పనుల వత్తిడి వల్ల మరిచిపోయాడు.

ఆయన్ని ఆ సమయంలో అక్కడ చూడడం శుక్రవర్ణ మహంతకు థ్రిల్లింగ్‌గా వుంది.

దానిక్కారణం వాళ్ళిద్దరి ముప్ఫైఏళ్ళ ఆహదర్యం.

రాబర్టు మర్చంట్ అక్కడే ఆగిపోయాడు. తను మహంత వెనక ఎంతవరకు వెళ్ళాలో ఆ హద్దులు రాబర్డు మర్చంట్‌కు తెలుసు.

తనకు బాగా సన్నిహితుడైన ఆ వ్యక్తి ఫంక్షన్‌కు వచ్చినట్లు ఎవరూ చెప్పకపోవడం ఆశ్చర్యంగా వుంది. శుక్రవర్ణం మహంతకు.

అడుగుల చప్పుడికి తల తిప్పాడు ఆ వ్యక్తి

ఆ వ్యక్తి-

కృపానంద దేశ్‌ముఖ్ ఆరవై రెండేళ్ళ దేశ్‌ముఖ్ యుద్ధ వీరుడిలా వుంటాడు.

అరడుగుల పొడవు, శ్వేతవర్ణలోకి మారుతున్న నలుపు రంగు జుత్తు, బంగారు రజాన్ని, పాల మీగడతో కలిపినట్టు దేశం రంగు, చిన్న కళ్ళు, పొడవాటి ముక్కు, బండగా వున్నా ఠీవిగా అతితక్కువ మందికి తెలుసు. దేశ్‌ముఖ్ ప్రతిభ ఏమిటో తెల్సిన ఒకే ఒక వ్యక్తి శుక్రవర్ణ మహంత.

కృపానంద దేశ్‌ముఖ్ ద్రోణుడైతే, శుక్రవర్ణ మహంత అర్జునుడు

కృపానంద దేశ్‌ముఖ్ గురించి ప్రపంచానికి తెలియకపోవచ్చు ఇండియాకు బాగా తెలుసు.

చిన్న చేపలా కనబడే దేశ్‌ముఖ్ వ్యాపార రంగంలో ఒక తిమింగలం.

ఆ విషయం తెల్సిన ఏకైక వ్యక్తి శుక్రవర్ణ మహంత.

కృపానంద దేశ్‌ముఖ్ ఇండియాలోని, ఆంధ్రప్రదేశ్‌లోని, తెలంగాణా ప్రాంతపు దేశ్‌ముఖ్ ల వంశానికి చెందినవాడు.

ఎంతటి విషాద పరిస్థితుల్లోనైనా పెదవుల మీద చిరునవ్వు, మృదువైన చేతులకు మెత్తని గ్లవ్స్....కృపానంద దేశ్‌ముఖ్ విలక్షణతకు, అనుభవ పరాకాష్టకు చిహ్నాలు.

“నువ్వు అడవిలోకి వెళ్ళినప్పుడు పులిని నమ్ము. క్షేమంగా తిరిగి వస్తావు....నీళ్ళలోకి అ దిగినప్పుడు మొసలిని నమ్ము హాయిగ ఒడ్డు పడితావ్.....మోసపోతావ్” కృపానంద దేశ్‌ముఖ్ మిత్రులతో అప్పుడప్పుడూ చెప్పేమాట యిది. ఆ మాటకు ఆయనెప్పుడూ కట్టుబడి వుంటాడు.

ఆయన చెప్పే ఇంకొక మాట.....

“ఇండియా [illegible] వరల్డ్” [illegible] కృపానంద దేశ్‌ముఖ్ వరల్డ్”

అలా  అని కృపానంద దేశ్‌ముఖ్ చెప్పడానికి కారణాలున్నాయి.

"వరల్డ్ ఈజ్ మై బిజినెస్ సెంటర్" ఇలా చెప్తున్న వ్యక్తి శుక్రవర్ణ మహంత.

ఇద్దరి మధ్యా ప్రధానమైన తేడా యిదే.

వాళ్ళిద్దరూ కన్పించని రెండు భిన్న ధృవాలు.

నిరంతరం తమ వ్యాపారాలకు పదునుపెట్టే గురుశిష్యులు.

తలతిప్పి చూసిన కృపానంద దేశ్‌ముఖ్ ప్రసన్నంగా నవ్వాడు లేచి శుక్రవర్ణ మహంత చేతిలోచెయ్యి కలిపి, అభిమానంగా గుండెలకు హత్తుకుని-

"విష్ యూ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే మైడియర్ శుక్రా........."

"చప్పుడు చెయ్యని సద్దాం బాంభులా మీరొస్తారని వూహించలేదు"

శుక్రవర్ణ మహంత తెలుగులో పలకరించాడు.

వాళ్ళిద్దరూ కల్సుకున్నప్పుడు తెలుగులోనే మట్లాడుకుంటారు.  మిగతావాళ్ళకు ఆ భాష సైన్ లాంగ్వేజ్‌లా వుంటుంది.

కృపానంద దేశ్‌ముఖ్ సూటిగా శుక్రవర్ణ మహంత కళ్ళ వైపు చూశాడు.

బిలియనీర్ ప్రస్తుత మనస్తత్వాన్ని,కళ్ళతోనే అంచనా వేస్తున్నాడు కృపానంద దేశ్‌ముఖ్.

"నువ్వు ఏదీ ఎప్పుడూ ఆకారణంగా చెయ్యవు......ఇరాన్, ఇరాక్ వార్‌కి మూడేళ్ళ క్రితమే నువ్వు జార్జిబుశ్‌తో స్నేహం చేసిన వాడివి వార్ జరుగుతున్నప్పుడే, నీ గురించి ప్రపంచానికి తెల్సింది........కానీ జార్జిబుష్‌తో నువ్వు స్నేహం నువ్వెందుకు చేస్తున్నావో నాకు తెలుసు...... ఇప్పుడూ అలాంటిదేదో చేస్తున్నావనినాకు తెలుసు" అని ఒక్క క్షణం ఆగి, గ్లాసులోని షాంపైన్‌ని సిప్ చేసి-

"నీ బర్త్‌డే కదా.......... రెండు గంటలసేపు, నీ వైభవాన్ని కళ్ళారా చూడాలని వచ్చాను" సిగార్ వెలిగిస్తూ అన్నాడు కృపానంద దేశ్‌ముఖ్.

నీ వైభవాన్ని, నీ సంపదను,నీ అంతస్తును, నీగొప్ప దనాన్నిచూడటానికి వచ్చానని తనతో చెప్పేవాళ్ళు చాలా ఆరుదన్న విషయం తెలిసిన శుక్రవర్ణ మహంత నవ్వాడు.

"ఈ మార్బిల్లా సిటీని, ఈ కాస్టిలీయస్ట్ గెస్టుల్ని చూసి నా వైభవాన్ని అంచనా వేస్తున్నారా మీరు....... అలాగనుకుంటే, మీరు పొరపాటు పడినట్టే" నవ్వుతూ అన్నాడు శుక్రవర్ణ మహంత.

"నువ్వు తలచుకుంటే ఓపెన్ స్పెయిన్‌లో ఫంక్షన్‌లోని ఎరేంజ్ చెయ్యగలవ్.......ఆ విషయం నాకు తెలుసు. కానీ అటు అమెరికన్స్.  ఇటు రష్యన్స్‌తో బిజినెస్ డీలింగ్స్ పాడవటం ఇష్టలేక.......ఫంక్షన్‌ని ఇక్కడ ఎరేంజ్ చేసి వుంటావ్.......అవునా?"

ప్రపంచాన్ని తన  గ్రిప్‌లో వుంచుకోడానికి ప్రయత్నిస్తున్న శుక్రవర్ణ మహంతకు అది పొగడ్తో, తిట్టో అర్థంకాలేదు.  సంశయంగా కృపానంద దేశ్‌ముఖ్ వైపు చూశాడు.

'నో.......ఆయామ్.....వెరీ హేపీ కృపానంద సాబ్! కమాన్........పార్టిసిపేట్ విత్ మీ షేర్ యువర్ ఫన్"

శుక్రవర్ణ మహంత టాపిక్‌ని డావర్టు చెయ్యడం వెంటనే గ్రహించాడు. కృపానంద దేశ్‌ముఖ్.

మరో మాట మాట్లాడకుండా ముందుకు అడుగు వేశాడు.

అతిరథుల, మహారథుల మధ్య శుక్రవర్ణ మహంత బర్త్‌డే ఫంక్షన్ ప్రారంభమైంది.

కార్యక్రమం నలభై అయిదు నిమిషాలసేపు జరిగింది.

స్పానిష్ శిల్పుల నేర్పరితనానికి- అత్యద్భుత కళా వైభావాని నిదర్శనంలా వుంది అ డైనింగ్ హాల్.

రాయల్ గెస్టుల్ని స్వయంగా ఇన్వవైట్ చేస్తున్నాడు. శుక్రవర్ణ మహంత.